


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 30 మార్చి 2025 14 పేజీలు


# తెలుగు" దనం ఉట్టి పడే "ఉగాది"

## - నేటి నుండి "విశ్వా వసు" నామ సంవత్సరం మొదలు
## - షడ్రుచుల కలయిక.. సకల శుభాల పండుగ
## - పంచాంగ శ్రవణానికి ఆలయాల ముస్తాబు 2లో

సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలుగు దనం ఉట్టి పడే ఉగాది పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. మరో తెలుగు నూతన సంవత్సరం ఆదివారంతో మొదలు కానుంది.. తెలుగు ప్రజలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగల్లో ఉగాది పండు గకి ఎంతో ప్రాముఖ్యత ఉంది.. సాంప్రదాయం ఉట్టిపడేలా ఉగాదిని జరుపుకోవడం.. షడ్రుచు లను ఆరగించడం ఈ పండుగ విశిష్టతను చాటి చెబుతుంది.



## ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా....

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో










































# తెలుగు" దనం ఉట్టి పడే "ఉగాది"

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**ఎంతో విశిష్టత కలిగిన పండుగ..**

ఉ.. అంటే నక్షత్రం, గా.. అంటే గమనం లెక్కించుట ప్రారంభించే రోజు అని అర్థం. అలాగే యుగం అంటే ద్వయం లేదా జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణ ద్వయ సంయుతాన్ని యుగం అంటారు. ఈ యుగానికి ఆది యుగాదిగా మారిందని, ఉగాది శబ్దానికి ప్రతి రూపంగానే ఈ ఉగాది వచ్చిందని పెద్దలు వేద పండితులు చెబుతుంటారు. ఉగాది పండుగ రోజు నుంచే వసంత రుతువు ప్రారంభమవుతుంది. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి ఏడాది చైత్రశుద్ధ పౌడ్యమి నాడు ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటారు.

**- పండుగకి అంతా సిద్ధం..**

ఈ ఏడాది నేడు ఉగాది పండుగ జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి, విశ్వావసు నామ సంవత్సరానికి ఆహ్వానం పలకనున్నారు. ఈ ఏడాది విశ్వాసను నామ సంవత్సరంలోకి మనమందరం అడుగుపెట్టబోతున్నాం. తెలుగు రాష్ట్రాల్లో కాకుండా కర్ణాటక, బెంగాల్, కేరళ, పంజాబ్, మహారాష్ట్ర, అస్సాం రాష్ట్రాల్లో కూడా ఉగాది పండుగను విశేషంగా జరుపుకుంటారు.

**వసంత కాలం.. వాతావరణంలో మార్పులు..**

కొత్త సంవత్సరం ఉగాది నుంచే వసంత కాలం మొదలవుతుంది. వాతావరణం ఈరోజు నుంచి ప్రత్యేక అందాలను సంతరించుకుంటుంది. ఈ సమయంలో వృక్షాలు కొత్త ఆకులు, పూలతో, కోకిలలు కిలకిల పలుకుతూ, చూపరులను ఆహ్లాద పరుస్తాయి.

**- సృష్టి ఆరంభమైన రోజుగా..**

ఉగాది, యుగాది అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. ఉగ అంటే నక్షత్ర గమనం అని అర్థం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది. యుగం అనగా ధ్యేయం లేదా జంట అని అర్థం. ఉత్తరాయన దక్షిణాయన ద్వయయ సంయుతం యుగం కాగా యుగానికి అదే యుగాదిగా మారిందని వేదాలు చెబుతున్నాయి. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా యుగాది గా రూపొందింది. చైత్రమాసం శుక్లపక్షం పాద్యమి రోజున ఈ జగత్తును బ్రహ్మదేవుడు సృష్టించాడని నమ్ముతారు. సోమశేఖరుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడికి సహకరించి తిరిగి బ్రహ్మదేవుడికి సమర్పించిన సందర్భంగా ఉగాది ఆచరణలోకి వచ్చిందని ప్రతిదీ చైత్ర శుద్ధి పాద్యమి రోజున సూర్యోదయం వేళ బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని వేదాలు చెబుతున్నాయి. బ్రహ్మదేవుడు అనంతమైన విశ్వాన్ని ఉగాది రోజునే అంటే చైత్రమాసం శుక్లపక్షం పాద్యమి రోజునే సృష్టించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈరోజు నుంచే ఈ లోకం ప్రారంభమైంది. ఈ సంవత్సరం ప్రజలు సుఖసంతోషాలతో జీవించనుండడం శుభపరిణామం.

**- ఎంతో ప్రాముఖ్యత కలిగిన పంచాంగ శ్రవణం.**

పంచాంగ శ్రవణం అంటే ఐదు అంగాలు అని అర్థం చెబుతారు. ఇందులో తితి, వార,నక్షత్ర ,యోగ, కరణం అని ఐదు అంగాలు ఉంటాయి. ఈ ఐదింటిని వివరించేదే ఈ పంచాంగ శ్రవణం. ఉగాది రోజు ఆలయాలు ముస్తాబు చేసి వేద పండితులు, పురోహితులు నిర్వహించే పంచాంగ శ్రవణానికి హాజరై ప్రతి ఒక్కరూ ముఖ్యంగా వింటారు. ఈరోజు తెలుగు వారి నూతన సంవత్సరానికి ప్రారంభమైన రోజు కాబట్టి పూజా గదిలో పంచాంగం ఉంచాలని చెబుతుంటారు. ఏడాది పాటు చేయాల్సిన కార్యక్రమాలకు అనువైన వాటిని చూపించే కరదీపికగా దీనిని భావించి పూజా గదిలో పంచాంగాన్ని ఉంచుకోవడం ఆనవాయితీ. క్రోధి నామ సంవత్సరంలో శుభ ఫలితాలు వస్తాయి. దుఃఖాలు తొలగిపోయి కష్టాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

**- షడ్రుచులు కలయికగా..**

ఉగాది రోజు ఉదయమే త్వరగా నిద్ర లేచి తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరిస్తారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరించి ఇంటి ముందు ముగ్గులు వేసి ఆనందిస్తారు. వసంతలక్ష్మిని స్వాగతిస్తారు. ఉగాది రోజు ముఖ్యమైన వంటకు ఉగాది పచ్చడి షడ్రుశుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. ఈ ఉగాది పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థము ఒక్కొక్క భావానికి అనుభవానికి ప్రతీక.

మొదటగా తీసుకునే షడ్రుచులు ఏడాది పాటు జీవన గమ్యాన్ని ఏర్పాటు చేస్తాయని చెబుతుంటారు. అందులో బెల్లము తీపి ఆనందానికి గుర్తు, ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం.వేప పువ్వు చేదు జీవితంలో బాధ కలిగించే అనుభవాలకు గుర్తు. చింతపండు పులుపు ఓర్పు నేర్పుల పరిస్థితులకు గుర్తింపు.మామిడి కొత్త సవాళ్లకు గుర్తు. కారం సహనం కోల్పోయినట్లు చేసే పరిస్థితులకు ప్రతీక. ఈ షడ్రుచులలో మిశ్రమమే ఉగాది పర్వదినం రోజు తీసుకునే పచ్చడి. ఈ పచ్చడి వైద్య పరంగా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.

**- పంచాంగ శ్రవణంతో అంతా మంచి.**

**- నిట్టూరి అంబరీష్ శర్మ, వేద పండితులు.**



పంచాంగ శ్రవణం వినడం వలన మానవునికి సంపద, ఆయుష్షు, పాపప్రక్షాళన, వ్యాధి నివారణ, గంగా స్నాన పుణ్యఫలం వస్తాయని విశ్వసిస్తారు. కాల చక్రము భగవంతుని స్వరూపము. మనకు మార్పు కలిగి నేటి నుంచి శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా క్షేమమే కలుగుతుంది. ఎవరు భయాందోళనకు గురయ్యే అవసరం లేదు. ఈ సంవత్సరం అన్ని ఇల్లాల్లో శుభాలు శోభిల్లే విధంగా ఉంటుంది. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి పంటలు ఏపుగా పండుతాయి ఆహార పంటలతో పాటు ఇతర పంటల ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. క్రోధి నామ సంవత్సరంలో శుభ ఫలితాలు వస్తాయి. దుఃఖాలు, కష్టాలు తొలగిపోతాయి. ప్రజల్లో భక్తి భావము పెరిగి ప్రతి ఇల్లు శోభాయమానంగా వెలుగొందుతుంది.

## ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా....

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం అని అన్నారు.ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరైనారు.

# కుటుంబ కలహాలతో భార్య భర్తల ప్రాణాలు బలి

**- భార్యను రోకలి బండతో కొట్టడంతో మృతి**

**- ఉరేసుకుని భర్త ఆత్మహత్య**

**సూర్య మల్యాల**





భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ కలహాలు ఇద్దరి ప్రాణాలను బలికొన్న ఘటన మల్యాల మండలం లంబాడి పెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం లంబాడి పెల్లి గ్రామానికి చెందిన సాదుల దుర్గయ్య వివిధ రాష్ట్రాలు తిరుగుతూ మూలిక వైద్యం చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. గత కొన్ని రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చిన దుర్గయ్య భార్య రాజవ్వ మధ్య కుటుంబ కలహాల తో శుక్రవారం గొడవ జరిగింది. ఆ గొడవలో దుర్గయ్య రోకలి బండతో భార్య రాజవ్వ తలపై బాధడంతో గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు స్పంది ంచి ఆమెను కరీంనగర్ ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా నిన్న అర్ధరాత్రి మరణించింది .ఆ విషయం తెలుసుకున్న దుర్గయ్య శుక్రవారం రాత్రి బీరయ్య గుడి వద్ద ఉన్న జామ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తము జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు. కుటుంబ కలహాలతో రెండు ప్రాణాలు బలి కావడంతో లంబాడిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఏసీబీకి వలలో అవినీతిపరులు

**- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ,ఔట్సోర్సింగ్ ఉద్యోగి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ పురుషోత్తం ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ శ్రీనివాస్ రెడ్డి 60000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.పండ్ల వ్యాపారాల లైసెన్స్ రెన్యూవల్ కోసము డబ్బులు అడిగారంటూ ఏసీబీకి పండ్ల వ్యాపారస్తుడు ఫిర్యాదు చేసినారు.అతని నుండి 60 వేలు లైసెన్స్ ల కోసం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా కరీంనగర్ ఏసీబీ అధికారి వివి రమణమూర్తి పట్టుకున్నారు. నిందితులను కోట్లు హాజరు పరిచి రిమాండ్ కు పంపించారు.

# కంపు కొడుతోంది...

**- పందులు కుక్కల స్వైర విహారం**

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**


మండల కేంద్రం నుండి నర్మాల కు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి చెప్తా నిల్వలో పేరుకు పోయి కంపు కొడుతోంది. పారిశుద్ధం పై ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో చెత్తకుప్పలు రహదారి వెంబడి తటాంకమును తలపిస్తోంది. దీంతో పందులు కుక్కలు, కోతులు, స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్డు వెంబడి వెళ్లే వాహనాదారులు ముక్కు మూసుకొని పోతున్నారు. చెత్త కుప్పలు పేరుకు పోయి దుర్గంధం వేదజల్లుతోంది. ఈగలు దోమల వల్ల రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్త కుప్పలను శుభ్రం చేయించి అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## వ్యవసాయ సహకార సంఘాలను నిర్వీర్యం చేయవద్దు

### - బండి దేవదాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి సెంటర్ వాళ్లకు అప్పగించడం వల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వీర్యం అవుతాయని సిరిసిల్ల సహకార సంఘం చైర్మన్ బండి దేవదాస్ అన్నారు.సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభ బండి దేవదాస్ అధ్యక్షతన శనివారం రోజున నిర్వహించారు.సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభ జరుగగా ఇందులో 2024- 25 సంవత్సరపు వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా పలువురు సభ్యుల సూచనలు సలహాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ మాట్లాడుతూ సహకార సంఘాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ సహకార వ్యవస్థను రక్షించుకొనుటకు స్వయం పరిపాలన స్వయంకృషితో ప్రభుత్వ సహాయం లేకుండా స్వయం సమృద్ధి సాధించేందుకు సొంత నిధులు సమకూర్చుకొని డిపాజిట్లను సేకరించి తక్కువ వడ్డీతో అప్పులిచ్చి సంఘాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలిపివేసి ఐకెపి సెంటర్లకు అప్పగించడం జరిగిందని తద్వారా సహకార సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇవ్వాలని బండి దేవదాస్ కోరారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఐకెపి వారు నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాలకు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్లు ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, బైరి ప్రభాకర్, గడీల సురేష్ కుమార్, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి,మీరాల భాస్కర్ యాదవ్, పన్యాల ప్రమీల,సత్తు వెంకట్ రెడ్డి, వెన్నమనేని శ్రీధర్ రావు,కొమ్మేట పరిచయ, శనిగరపు లక్ష్మి, బాణావత్ గున్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరగాలి

### - మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**సూర్య బోయినపల్లి**



రంజాన్ పండుగను పురస్కరించుకొని తడగొండ గ్రామంలోనీ మధిన మాజిద్ కమిటి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు ఇచ్చిన జోగినిపల్లి శ్రీనివాస రావు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య ఆధితిగా విచ్చేసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయినిపల్లీ మండలం తడగొండ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. తడగొండ గ్రామంలోనీ ఏర్పాటు చేసిన విందులో సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ జెడ్పిటిసి కొంకటి లచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ సర్పంచ్ చిందాం రమేష్, చెపురి కనుకయ్య, బిఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మేడుదుల మల్లేశం,డాక్టర్ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, గురజాల కోటి, బుర్ర రాజు, తడగొండ రాజేశ్, గోగురి తిరుపతి రెడ్డి, డాక్టర్ సత్యం దుస మధు,మాజిద్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ రఫీ,కమిటి గౌరవ అధ్యక్షులు హైమద్ హుస్సేన్, మొలిశాబ్ సభ్యులు మహ్మద్ హుస్సేన్ మమ్మద్ లతీఫ్, మమ్మద్ ఇస్మాయిల్ ఏస్ కె షాదుల్లా తదితరులున్నారు.

## కోనరావుపేటలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య కోనరావుపేట**



రంజాన్ పండుగను పురస్కరించుకుని కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును శనివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పండుగను మత సామరస్యంగా జరుకోవాలన్నారు.ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్ రెడ్డి,ఎస్సై ప్రశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ ప్రభాకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు అజీమ్ పాషా,వెంగలి వెంకన్న,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ నర్సింహ చారి రవీందర్ రెడ్డి,గొట్టే శంకర్,యూత్ అధ్యక్షుడు బండి ప్రభాకర్,ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులకు త్రాగునీరు...

### - వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు కోలుముల బాల్ రెడ్డి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో త్రాగునీరు లేక అడవి జంతువులు అలమటిస్తున్నాయి. ఫారెస్ట్‌లో వన్యప్రాణుల దప్పిక తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి కుండీలలో గోరంటాల గ్రామానికి చెందిన వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు కొలుమూల బాల్ రెడ్డి కోతులకు ఆహారం,అడవి జంతువులకు త్రాగునీరు అందించి మానవత్వం చాటుకున్నారు.

## నారాయణ పాఠశాలలో ఉగాది వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నారాయణ పాఠశాలలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని విద్యార్థులందరికీ అందించారు.ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల వలె మన జీవితంలో కష్టనష్టాలు,సుఖశాంతులు అన్ని రకాల భావోద్వేగాలు ఉంటాయని నారాయణ ప్రిన్సిపాల్ జీమోల్ విద్యార్థులకు తెలియజేశారు.వసంత ఋతువుల వలె విద్యార్థులందరి జీవితాలు చిగురించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏటీఎం చైతన్య రావు,ఆర్ ఐ సత్యం రావు,కోఆర్డినేటర్స్ ప్రవీణ్,అకాడమిక్ డీన్ మహేష్,ఏవో రాజేశం, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ - ఆర్డీఓను కలిసిన మహమ్మద్ రఫీక్

**సూర్య, వేములవాడ**



వేములవాడ ఆర్డీఓను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం టీయుడబ్ల్యూ జేహెచ్-143 ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు,నివేషనా స్థలాలు తదితర అంశాల గూర్చి ఆర్డీఓతో చర్చించారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. వారి వెంట ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు జిల్లా రమేష్ ఉన్నారు.

## సీతారాముల కళ్యాణంకు రాజన్న క్షేత్రం ముస్తాబు

**సూర్య, వేములవాడ**




శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం సీతారాముల కల్యాణానికి ముస్తాబవుతుంది. ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరో తేదీ వరకు సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఉంటాయని ఈవో వినోద్ తెలిపిన విషయం మనందరికీ తెలిసిందే. ఇప్పటికే ఏర్పాట్లని పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి నేపథ్యంలో చేస్తున్నట్లు శనివారం ఆలయ అధికారులు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఇఫ్తార్ విందులో ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనారిటీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పది పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని కలెక్టర్ సందీప్ కుమార్ జా పరిశీలించారు.సిరిసిల్ల పట్టణం గీతానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మరోవైపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ఏవిధమైన సమస్యలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 35పరీక్షా కేంద్రాలలో మొత్తం 6767మంది విద్యార్థులకు గాను 99.80 హాజరు శాతంతో 6753 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఆయన తెలిపారు.

## అగ్నివీర్‌కు లక్ష్మీపూర్ యువకుడి ఎంపిక

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు వట్టిమల్ల సాయితేజ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు.సాధారణ కుటుంబానికి చెందిన వట్టిమల్ల సాయితేజ స్థానికంగానే విద్యను పూర్తి చేశారు. తల్లిదండ్రులు లక్ష్మణ్, రాణిలు వ్యవసాయ పనులు చేస్తూ కుమారుడిని చదివిపించారు.దీంతో పాటు లక్ష్మణ్ స్కూల్‌కు ఆటో నడిపేవాడు.తల్లిదండ్రుల కష్టాన్ని చేస్తూ పెరిగిన సాయితేజ భారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో సాయితేజ గత రెండేళ్ళుగా కరీంనగర్‌లో ఉంటూ శిక్షణ పొందుతున్నాడు.ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు.అగ్నివీర్‌కు ఎంపికైన యువకుడు సాయితేజను గ్రామ యువకులు,పెద్దలు అభినందనలు తెలిపారు.

## పౌర హక్కుల దినోత్సవం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం భూక్యా తండా గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహించారు. అధికారులు గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఇంఛార్జి తహశీల్దార్ ముక్తార్ పాషా మాట్లా డుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.





# అందరి సహకారంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో గాయత్రి బ్యాంకు

## - త్వరలో మరో 15 బ్రాంచ్‌ల ఏర్పాటు - ముఖ్యకార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజలందరి సహకారంతో కో ఆపరేటివ్ బ్యాంకులలో గాయత్రి బ్యాంకు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ముఖ్యకార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా గల గాయత్రి బ్యాంకు హెడ్ ఆఫీస్ లోని సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో మరో 15 నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 11 సెప్టెంబర్ 2000 సంవత్సరం రోజు జగిత్యాల కేంద్రంగా ప్రారంభించబడిన ది గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు, నేటికి రూ.1779.15 కోట్ల డిపాజిట్లు, రూ.1339.55 కోట్ల ఋణ నిలువ కలిగి రూ.3118.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి 7,88,304 మంది ఖతాదారుల మన్ననలతో, మల్టిస్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకుగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 62 బ్రాంచీలతో



సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 26 నూతన బ్రాంచీలను ప్రారంభించుకొని, మరో 6 బ్రాంచీలను కలిగియున్న యాదగిరి లక్ష్మి నరసింహస్వామి బ్యాంకును విలీనం చేసుకోవడం ద్వారా మొత్తం 62 బ్రాంచీలను కలిగి ఉండగా మరో 4 బ్రాంచీలు ఎప్రిల్, మే మాసంలలో ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. తద్వారా 66 బ్రాంచీలతో, సమగ్ర పర్యవేక్షణ కోసం 5 రీజియన్లుగా విభజించి వాటికి అనుభవం గల అధికారులను రీజియన్ మేనేజర్ లుగా నియమించడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు నూతనంగా మరో 15 బ్రాంచీలను ఏర్పాటుచేయుటకు అనుమతించారన్నారు. ఇట్టి 15 బ్రాంచీలను 2026 మొదటి అర్ధవార్షికంలోగా ప్రారంభించుటకు మేనేజ్మెంట్ కృతనిశ్చయంతో ఉంది. ఇట్టి బ్రాంచీల నెట్వర్క్ దక్షిణ భారతదేశంలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో అత్యధిక బ్రాంచీల నెట్వర్క్ మొదటి స్థానంలో నిలిచాము. అలాగే సూక్ష్మ పర్యవేక్షణ కోసం హెడ్ ఆఫీస్‌లో అయిదు డిపార్ట్మెంట్లను ఏర్పాటుచేసుకొని, అనుభవం గల అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు. అన్ని శాఖల క్రింద 338 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి సేవలను వినియోగదారుల చెంతకు అందిస్తున్నాము. అలాగే త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్, డైరెక్ట్ ఆర్.టి.జి.ఎస్ వంటి సేవలను ప్రారంబించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రామ్ సత్యనారాయణ, జనరల్ మేనేజర్ ఇమ్మాడి శ్రీలత, డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్. కృష్ణా రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ వేగవంతం చేయాలి

## - క్రైస్తవ సంఘాల డిమాండ్ - శాంతియుత కొవ్వత్తుల ప్రదర్శన

**సూర్య మెట్‌పల్లి**

క్రైస్తవ సువార్తికుడు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద కోరుట్ల నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతి చెంది మూడు రోజులవుతున్న ఆంధ్ర పోలీసులు ఇప్పటికి ఎటువంటి ఆధారాలు సేకరించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పక్కాగా హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని,ఒక పూజరిని చెంప దెబ్బ కోడితేనే రాజకీయ నాయకులు



మానవ హక్కుల సంఘాలు గోలచేస్తే, ఒక క్రైస్తవున్ని అతి దారుణంగా హత్య చేస్తే ఏ ఒక్క నాయకుడు స్పందించ లేదని మండిపడ్డారు. శాంతియుతంగా ఉన్న క్రైస్తవులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఒకేసారి క్రైస్తవులందరు రోడ్డుపైకి వస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. క్రైస్తవులు నిద్రపోతున్న సింహాలని వారి జోలికి రావద్దన్నారు. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటని అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, అనాధ పిల్లలను చేరదీసి విద్యానందిస్తున్న ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపాలని, ఏపీ పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తున్నారని ప్రవీణ్ పగడాలది ముమ్మాటికీ హత్యే అని, ఇప్పటికైనా ప్రవీన్ పగడాల ను హత్య చేసిన దోషులును పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు శామ్యూల్ నాయక్, ప్రధాన కార్యదర్శి బ్రదర్ బొద్దురి సతీష్, ఉపాధ్యక్షుడు ఎలియా మెంగు,గౌతమ్,డాక్టర్ జాకబ్ కిరణ్, కోశాధికారి గిద్యోను,రాజా,బలిపీఠం,అపొస్తలు,ప్రభాకరరావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

## - జిల్లా అదనపు ఎస్పి భీమ్ రావ్

**సూర్య జగిత్యాల**

ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని జిల్లా అదనపు ఎస్పి భీమ్ రావ్ అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన ఎస్.ఐ మన్సూర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ గంగరాజంల పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ భీమ్ రావు రిటైర్డ్ అయిన ఉద్యోగులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ



ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ మన్సూర్ ఖాన్, 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుల్ గంగరాజంల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో RI వేణు, పదవి విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలోని ఒడ్డేర కాలనీలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన చేయడం జరిగింది. ఈ



సందర్భంగా తాజా మాజి సర్పంచ్ పర్వతం రమేష్, కాలని వాసులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**సూర్య బీర్పూర్**

భీర్పూర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ జడ్జ్ నీలిమ శనివారం విచ్చేసారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన



పూర్ణకుం భంతో స్వాగతం పలికిన పిదప అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు పెద్ద సంతోషచార్యులు, మదుకుమారాచార్యులు,దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ రఘు,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు పెంచాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**

ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని నార్మల్ డెలివరీలపై గర్భిణీ లకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ అన్నారు. శనివారం



పట్టణంలోని ప్రభుత్వ సామా జిక ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను వైద్యులను, రోగులను అడిగి తెలుసుకు న్నారు. ఆసుపత్రి రికార్డులు పరిశీలించారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని నిధులు మంజూరు చేసి పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలని అసెంబ్లీలో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేశానని. రెండు మూడు నెలలలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయితే ఇక్కడి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఉండడంతో మెడికల్ అధికారులతో మాట్లాడి మందుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేందుకు వైద్యులు కృషి చేయాలని. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల స్థానంలో వైద్యులను నియ మించాలని జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ ను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ



ఆసుపత్రిని ప్రజలు వినియో గించుకొని మెరుగైన వైద్యాన్ని పొందా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ సాజిద్ అలీ, డాక్టర్ అమరేశ్వర్ తదితర వైద్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందించాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ముందస్తు సమ్మర్ ప్లానింగ్ మిషన్ భగీరథ వాటర్ ను ఇంటి ఇంటికి అందించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.



శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ స్టేట్ చాంబర్లో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్ల మరమ్మత్తులు సిసి రోడ్ల మరమ్మత్తులు పెండింగ్లో ఉన్నటువంటి పనులను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో పనిచేయాలని అధికారులను సూచించారు.జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్, జిల్లా వివిధ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. ఇట్టి సమావేశంలో డి ఆర్ డి ఓ రఘువరన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, ఈ పి ఆర్ ఓ, డిపిఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కమాన్‌పూర్ ఆదివరాహ స్వామి దేవస్థానం

# చైర్మన్‌గా ముస్త్యాల దామోదర్?

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరాహస్వామి దేవస్థానం చైర్మన్‌గా మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముస్త్యాల దామోదర్ పేరును రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఖరారు చేసినట్లు తెలిసింది. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు ఆదివరాహ దేవస్థానం చైర్మన్‌గా ముస్త్యాల దామోదర్ పేరును కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెల్లడించినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా ముస్త్యాల దామోదర్ తో పాటు వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి, దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావుకు, ఆయన తదనంతరం ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబుకు విధేయతగా ఉంటూ వస్తోంది. అలాగే జూలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా ఐదు సంవత్సరాల పాటు పదవి బాధ్యతలు నిర్వహించారు.

ఆదివరాహ దేవస్థానం అభివృద్ధికి దాతగా కూడా తనవంతుగా సేవలందిస్తున్నారు. ఆదివరాహ దేవస్థానానికి జూలపల్లి గ్రామం శ్రీరామ్ నగర్ నుండి రహదారి కోసం ముస్త్యాల దామోదర్ కుటుంబం తమ భూమిని ఇచ్చారు. కమాన్ పూర్ మండల కేంద్రం నుండి ఆదివరాహ దేవస్థానం వరకు రహదారి విస్తీర్ణంలో భాగంగా ఎల్ ఆకారంలో కొన్ని గుంటల భూమిని ఇచ్చారు. ప్రతి ఏడాది ఉగాది పర్వదినం వేళ ఆదివరాహ దేవస్థానా నికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల కోసం దామోదర్ కుటుంబం తమ భూమిని భక్తుల సౌకర్యార్థం తమ భూమిని విని యోగించుకునేందుకు చదును చేయించి ఇస్తు న్నారు. వీరి స్థలంలో భక్తులు వచ్చే వాహనాలు నిలుపుదల చేయడంతో పాటు అదే ప్రదేశంలో వాహన పూజలు కూడా నిర్వహిస్తుంటారు.



ఆదివరాహ స్వామి దేవస్థానం అభ్యున్నతికి తమ వంతుగా సేవలు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ నేపథ్యంలోనే ముస్త్యాల దామోదర్ కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు.. జూలపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల దామోదర్‌కు ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్‌గా పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీకి, శ్రీపాద రావు కుటుంబానికి వినయ విధేయతగా ఆదివరాహ స్వామి దేవస్థానానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా దామోదర్‌కు చైర్మన్ పదవి దక్కిందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షిస్తున్నారు.

**-దేవస్థానం చైర్మన్ పదవిపై తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

**-వైనాల రాజు అధ్యక్షులు,కమాన్పూర్ మండల కాంగ్రెస్**

కమాన్పూర్ మండలంలోని ఆది వరహా స్వామి దేవస్థాన చైర్మన్ పదవిపై బిఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని కమాన్పూర్ మండల కాంగ్రెస్ వైనాల రాజు అధ్యక్షుడు అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో త్వరలోనే పది సంవత్సరాల నుండి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు పదవులు లభి స్తాయని తెలిపారు. ఆదివరాహ స్వామి దేవస్థాన చైర్మన్‌కు సంబంధించి ఎటువంటి నిర్ణయం ఫైనల్ కాలేదు. కానీ కొంతమంది బిఆర్ఎస్ కోవర్టులు కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. కావున కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు ఇట్టి ప్రచారాన్ని నమ్మవద్దని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నామినేట్ పదవుల భర్తీ జరగనుందని తెలిపారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య- పెద్దపల్లి రూరల్**

పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు లక్ష్మీ గణపతి సరస్వతికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి నూతన సంవత్సరానికి మొదటి రోజు, చైత్ర శుక్ల పక్ష పాడ్యమి నాడు జరుపుకుం టారు. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం





మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ అన్నారు. ఉగాది పండుగ యొక్క పౌరాణిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరిస్తూ, నూతన సంవత్సర ఆరంభంలో ఆచరించాల్సిన ఆచారవ్యవహారాలు, పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యత, పంచాంగంలోని గ్రహ గమనాలు మన జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాల గూర్చి చక్కగా వివరించారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అని అన్నారు. ఈ సందర్భం గా అందరికీ విశ్వావసునామ సంవత్సర శుభా కాంక్షలు తెలిపి, అందరూ ఈ నూతన సంవత్స రంలో తమ తమ లక్ష్యాలను సాధించాలని కోరా రు. ఈ వేడుకల్లో ప్రముఖ వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిం చారు. విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అలరిం చాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేద పండితుల ప్రసంగం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పొందారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

**- డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని డిప్యూటీ తహశీ ల్దార్ విజయేందర్ అన్నారు. ప్రతి నెల చివరి వారంలో భాగంగా మండలం లోని కొత్తపల్లి గ్రామంలో వారంలో భాగంగా పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు తమ హక్కులను పొందాలని ఎవరినైనా కించపరిస్తే ఫిర్యాదు చేయాలని అన్నారు.ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగిం చుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించప రిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుంద న్నారు. ఈ సదస్సులో ఆర్ ఐ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, గ్రామస్తులు ఎల బోతారం శంకర్,పెరక సంతోష్,జోగు రాజయ్య,పంచాయతీ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రతి ఏటా ఉగాది పండుగ సందర్భంగా పెద్దపల్లి మండ లం పెద్దకల్వల గ్రామంలో పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామంలో ఉగాదికి ముందు రోజున అన్నదాన కార్యక్రమం,ఉగాది రోజున పట్నాలు(కల్యాణం), గ్రామ స్థులందరూ కలిసి బోనాలతో మొక్కులు చెల్లి స్తారు.అలాగే ఎద్దుల బండ్లు, వాహనాలు ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేయిస్తారు. శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉగాదికి ఒకరోజు ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉగాది రోజున పట్నా లు (కల్యాణం) అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ పర్వతాల మల్లన్న స్వామి ఆశీర్వాదం పొందాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## ఎల్ ఆర్ ఎస్ రాయితీని వినియోగించుకోవాలి

**- మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్**

**సూర్య మంథని**



ఎల్ఆర్ఎస్ 25% రాయితీని మంథని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని మంథని మునిసిపల్ కమిషనర్ మనోహర్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము ప్రకటించిన ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతం తగ్గింపు రాయితీ,ఆస్తి పన్ను (ఇంటి పన్ను) బకాయిలు గల యజమానులకు వన్ టైం సెటిల్మెంట్ స్కీం 2024-25 సంవత్సరం వరకు బకాయి ఉన్న ఆస్తి పన్ను ఒకేసారి చెల్లిం చిన వారికి ఆస్తిపన్నుపై గల వడ్డీలో 90 శాతం రాయితీని కల్పించడం జరిగినదని అన్నారు.ఈ అవకాశం మార్చి 31, 2025 వరకు మాత్రమే నని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం ఫోటో వీడియో గ్రాఫర్ల కొరకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి దీక్షను విరమింపచే శారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోస యేషన్ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, తాజొద్దీన్, బాషమీ యా, ఇమ్రాన్, అలీ, బాబా,అజ్జు, సుబ్ర హ్మణ్యం, మహేష్, కిషోర్, కొత్తూరు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు చట్టాలపై అవగానా కలిగి ఉండాలి

**సూర్య ఎలిగేడు**



ప్రజలందరు చట్టలపై అవగా హనా కలిగి ఉండాలని ఆర్ ఐ జయలక్ష్మి అన్నారు. శనివారం మండలం లోని దూళి కట్ట గ్రామం సివిల్ రైట్స్‌ను నిర్వ హించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. భారత రాజ్యాంగం కలిపించిన పలలను అంది పుచ్చు కోవాలన్నారు. తదనంతరం గ్రామం లో మౌలిక వసతుల కల్పనా పై అరా తీశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరెపల్లి పున్నమయ్య, సి ఆర్ పి లక్ష్మి నారాయణ,అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తారుపల్లి పాఠశాలలో ఉగాది ఉత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని ముందస్తుగా ఉగాది ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి, బొబ్బట్లు అందచేసి విద్యార్థులకు పండగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు అకినపల్లీ శ్రీనివాస్ మాట్లాడుతూ,పిల్లలు పండగ సాంప్రదాయాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం ఎన్.రమాదేవి, ఎన్.ఆగయ్య, కే.సత్య ప్రకాశ్ రావు, S.రాజమౌళి, జే. స్వరూప రాని పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు విజయం

## - ఘనంగా ఆల్ఫోర్స్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులకు నైతిక విలువలతో పాటు విద్య చాలా అవసరమని, విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే కాకుండా జీవితంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఎస్ఆర్ కన్వెన్షన్‌లో "ఆనందోత్సవ్" పేరుతో ఏర్పాటు చేసినటువంటి ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సరస్వతి దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులను సంతృప్తి పరచాలని వారు చెప్పారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందించి విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ విద్యార్థులకు కావలసినటువంటి అన్ని వనరులను కల్పిస్తూ వారిని వివిధ రంగాలలో నిర్వహించేటువంటి వివిధ పోటీ పరీక్షలలో, ప్రతిభ పాటవ పోటీలలో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని విజయం వైపు అడుగుల వేపించే బాధ్యత నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయూత నివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సంబరం అంబరాన్నంటాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నిందితుడిని పట్టుకున్న కరీంనగర్ సైబర్ పోలీసులు

## - ఇన్వెస్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న సైబర్ నేరస్తుడి అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో నివసిస్తున్నటువంటి బాధితుడికి సోషల్ మీడియా ప్లాట్ఫారం అయినటువంటి ఇన్స్టాగ్రామ్‌లో ఇన్వెస్ట్మెంట్‌కు సంబంధించినటువంటి ప్రకటన చూసి ఆ ప్రకటనతో ఆకర్షితుడై జులై 2024 నుంచి ఇన్వెస్ట్మెంట్ పెట్టడం ప్రారంభించాడు.ఇన్వెస్ట్మెంట్ పెట్టే క్రమంలో మొదటగా పెట్టినటువంటి వెయ్యి రూపాయలకు రెండు వేల రూపాయల వరకు లాభం రావడం జరిగింది.బాధితుడు సైబర్ నేరగాళ్లు మొదట పంపించినటువంటి లాభాన్ని మరియు వారి యొక్క మాటలను నమ్మి వారు చెప్పినటువంటి బ్యాంక్ అకౌంట్లో ఏడు దఫాలగా లోన్ సైతం తీసుకొని దాదాపు నలభై లక్షల తొంభై వేల రూపాయల వరకు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరిగింది.నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి ఆగస్టు మాసంలో సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కేసు విచారించే సమయంలో నేరస్తులు గుజరాత్ రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించడం జరిగింది. సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి తన యొక్క సిబ్బందితో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి నితిన్ దేవచంద్ భాయ్ గజేరాని ఈ నెల 27వ తేదీన పట్టుకోవడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లా కోర్టు అనుమతితో అక్కడి నుంచి ట్రాన్సిస్ట్ వారెంట్ పైన ఈ రోజు కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగింది..ఈ కేసులో నిందితునికి సహకరించిన వ్యక్తుల పైన గుర్తించి త్వరలో వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందని పోలీసు వారు తెలిపారు.నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు సూరత్ జిల్లా లో ఇన్వెస్ట్మెంట్ వ్యాపారం చేస్తున్నట్లు నటించి ఆర్బిఎల్ బ్యాంకు నుంచి VNB HOME CARE పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం బాధితుడు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ కు డబ్బులు పంపారని విచారణలో తెలిపారు.వీరు ఉపయోగించిన ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 19 వరకు కేసులు ఇప్పటికే గుర్తించామని, తెలంగాణ రాష్ట్రంలో రెండు జిల్లాలలో అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్ మరియు కేరళ రాష్ట్రంలో కూడా ఇతని పైన కేసులు ఉన్నాయని సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించినటువంటి సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డిని, ఆర్ఎస్ఐ దినేష్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వసీం అక్రమ్, రాజేందర్, కేశవ్, అరుణ్ లను తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ అభినందించడం జరిగింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్వెస్ట్మెంట్ పేరుతో, ట్రేడింగ్ పేరుతో వస్తున్నటువంటి సోషల్ మీడియా ప్రకటనల పైన అప్రమత్తంగా ఉంటూ వారికి ఎలాంటి సమాచారాన్ని పంపివ్వకూడదని, ఇన్వెస్ట్మెంట్ పెడుతూ డబ్బులను పోగొట్టుకోవద్దని, గుర్తు తెలియనటువంటి అప్లికేషన్ ఫైల్స్ ను డౌన్లోడ్ చేసి ఇన్వెస్ట్మెంట్ పెట్టకూడదని పోలీసు అధికారులు సూచనలు జారీ చేసారు.

# ఏప్రిల్ 2న బీసీల పోరుగర్జనను విజయవంతం చేద్దాం

## - పర్ష హనుమాన్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశా ల్లోనే ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న తలపెట్టిన చలో ఢిల్లీ బీసీల పోరు గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏప్రిల్ 2న తలపెట్టిన చలో ఢిల్లీ బీసీల పోరు గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రా లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పర్ష హనుమాన్లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీల రిజ ర్వేషన్ 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడానికి హర్షిస్తున్నామని అన్నారు. దీనికి సహకరించిన అన్ని పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.42 శాతాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి పంపినందు న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుల గణనలో భాగంగా బీసీల రిజర్వేషన్ ను 42 శాతాన్ని అమలు చేస్తూ చట్టాన్ని తీసుకు రావాలని, జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చట్టసభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ కులగననకు బిజెపి నాయకులు మద్దతు ఇచ్చిన తీరుగానే కేంద్రంలో కూడా బిజెపి ప్రభుత్వం బీసీలకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేకపోతే బీసీలంతా ఐక్యమై వారి పార్టీని భూస్థాపితం చేస్తామని హనుమాన్లు హెచ్చరించారు.ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల పోరు గర్జనను విజయవంతం చేయాలని,రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ప్రతి బీసీ బిడ్డ తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్, పట్టణాధ్యక్షుడు తడక కమలాకర్,నాయకులు తోట్ల రాములు యాదవ్,బచ్చు ప్రసాద్,కొండ విజయ్,బోయిని శ్రీనివాస్,వీరబోయిని శ్రీనివాస్, సామల తిరుపతి,జక్కని దామోదర్, బోయిని కమల్, చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యానికి ప్రతీక రంజాన్

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ఐక్యమత్యానికి, నిష్టకు రంజాన్ పండుగ ప్రతీక అని, రంజాన్ పర్వదినాన్ని ముస్లిం ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఉన్నంత కాలం ముస్లింలు నిష్టతో, నియమ, నిబంధనలతో భగవంతుడి సేవలో ఉంటారని, తమకు ఉన్న దానిలో బీదవారికి దానం చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికి ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు,తహశీల్దార్ కనకయ్య, మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్య,ఎస్ఐ యూసుఫ్ అలీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రంజిత్ రెడ్డి, శేఖర్, పలువురు ఉద్యోగులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# చల్లూరులో ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏలే మధుసూదన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలకపల్లి లక్ష్మణ్, గంజి కుమారస్వామి, బొంగుని రాజయ్య గౌడ్, బోదాసు కొమురయ్య, రామిడి ప్రభాకర్ రెడ్డి, గంజి రాజు, నారాయణ దాస్, కార్తీక్, ఎండి. నసీరుద్దీన్, ఎండి. సోహెల్, మజీద్ కమిటీ కుల పెద్దలు ఎండి. మోహిన్, జానీ, ఎండి. జాఫర్, ముస్లిం ప్రముఖులు హాజరయ్యారు.

# ఐఐటి ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షలో బోయినపల్లి విద్యార్థి స్టేట్ ర్యాంక్

**సూర్య బోయినపల్లి**




ఐ ఐ టి ఫౌండేషన్ హైదరా బాద్ వారు నిర్వహించిన పరీక్షలో బోయినపల్లి ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి దూస హర్షవర్ధన్ సాయి స్టేట్ టాపర్‌గా నిలిచారు. ఆరవ తరగతి టాపర్‌గా నిలిచిన నర్సింగ్ రోజు ధనుశ్రీ. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిల్లా ఆనందం, ప్రిన్సిపాల్ చంద్రమౌళి, విద్యార్థుల తల్లిదండ్రులు దుస కిషోర్, నర్సింగ్ జ్ నరేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# గత పాలకవర్గ పనులపై విచారణ చేపట్టాలి

## - చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



గత మున్సిపల్ పాలకవర్గ పనులపై జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజీ కౌన్సిలర్ కత్తెర దేవదాసు,చెన్నమనేని కమలాకర్ రావు మాట్లాడుతూ గత మున్సిపల్ పాలకవర్గంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు.గత పాలకవర్గం జరగని పనులకు కూడా బిల్లులు చెల్లించారని, నాసిరకం నిర్మాణాలు చేశారని ఆరోపించారు.లక్షల రూపాయలు దండుకొని కాంట్రాక్టు పద్ధతిలో లేబర్ లను పెట్టుకున్నారని అన్నారు.మున్సిపాలిటీలో ఇప్పుడిప్పుడే నిజాలని బయటకు వస్తున్నాయని వాటన్నింటిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరి చందన,వెలుముల తిరుపతిరెడ్డి,నేరెళ్ల శ్రీకాంత్,కుడిక్యాల రవి,నలిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

## - హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజూరాబాద్**

ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, నియోజక వర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజూరాబాద్ కేసి క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలకు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని, ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు



అందించిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. తాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో నిర్మించాలని, మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్య శ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డిఈ బాలరాజు, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు పంచాలి

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలందరికీ రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఉగాది ప్రజలంతా సంతోషంగా, ఆనందంగా జరుపుకునే పండుగని, కొత్త సంవత్సరం మన ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ



సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్లో శాంతి, శ్రేయస్సు, సామరస్యం, సంతోషాలను పంచుతుందని తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రారంభమయ్యే ఈ ఉగాది మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని, ఈ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. కొత్త చిగురులు వేసే వసంత రుతువు మొదలయ్యేదీ ఈ పర్వదినం నుంచేనని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని రాజేందర్ రావు చెప్పారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్యవసంతం నెలకొన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా దాని అను బంధ రంగాలు, వృత్తులు బలపడి, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి సాధిస్తుందని రాజేందర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ రాజేందర్ రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## భగవతి, అర్విన్ ట్రీలో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పురస్కరించుకుని భగవతి, అర్వీన్ ట్రీ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ బి.రమణ రావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి అమ్మవారి ముందు దీప ప్రజ్వలనతో ఆరంభించగా విద్యార్థులు ఉగాది పర్వదినం, సంస్కృతీ, సాంప్రదాయాలను గురించి వివరించగా, నృత్యాభినయంతో విద్యార్థులు ఉగాది ప్రాముఖ్యతను ప్రదర్శించగా, జీవితంలోని కష్ట సుఖాలు, సుఖ దుఃఖాలు, ఎన్నో అనుభవాలు, మరెన్నో అనుభూతుల కలయికల సమ్మేళనమే ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం అని, ఆరు రుచుల గొప్పదనాన్ని చాలా చక్కగా వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణతో పంచాంగ పఠనాన్ని ఎంతో చక్కగా వివరించారు. పాఠశాల ఛైర్మన్ బి.రమణ రావు మాట్లాడుతూ ఉగాది మన తెలుగు వారి నూతన సంవత్సరాది అని, సంస్కృతీ సాంప్రదాయాల కలబోతలే మన పండగల విశిష్టత అని తెలియచేశారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఎంతో భక్తి శ్రద్ధలతో సేవించి జీవితంలోని సుఖ దుఃఖాలను సమానంగా స్వీకరించాలని తెలియచేశారు. సాంప్రదాయ వేషధారణలో వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ అందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం తెలుగుదేశం పార్టీ మండల అడక్ కమిటీ అధ్యక్షులు గుండా పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నేలపట్ల పెద్ద రాజయ్య గౌడ్, సిహెచ్ వెంకటేష్, వి కొమురయ్య, దాడి మల్లేశం, పోచయ్య, మల్లయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఉగాది ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఉగాది ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థులు షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను ఎంతో చక్కగా వివరించారు. మరికొందరు విద్యార్థులు పంచాంగ శ్రవణం చేసి ఒక్కొక్కరి జాతక నక్షత్రం ప్రకారం ఆదాయ వ్యయాలు, రాజపూజ్యము అవమానాలను చాలా మంచిగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వేదం, శ్రీ వేదం పాఠశాలలో చదువుతోపాటుగా మన భారతీయ సంస్కృతి సంప్రదాయాల పైన ఎక్కువగా శ్రద్ధ చూపుతూ ప్రతి పండుగని పిల్లలకి ఎంతో చక్కగా నేర్పుతున్నామని వేదం, శ్రీ వేదం పాఠశాలలోని విద్యార్థులుకు రామాయణ మహాభారతాలలో పద్యాలు, శ్లోకాలు నేర్పించుచున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది పండుగ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని స్థానిక కట్టారాంపూర్ 11వ డివిజన్లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శనివారం రోజున ముందస్తు ఉగాది పండుగ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల అర్చన క్రాంతి కుమార్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం అందరూ కలిసి షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడి విద్యార్థులందరికీ పంచడం జరిగింది.

## సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లలో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య, కొత్తపల్లి**




శనివారం రోజున కరీంనగర్‌లోని రేకుర్తి,విద్యానగర్,తీగలగుట్టపల్లిలలో గల సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ విద్యాసంస్థలలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు ముందస్తుగా జరిగాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. "ఉగ" అనగా నక్షత్ర గమనం. నక్షత్రగమనానికి 'ఆది' 'ఉగాది'. అంటే సృష్టి ఆరంభమైనదినమే "ఉగాది". "ఉగాది పచ్చడి": ఉగాది నాడు షడ్రుచుల సమ్మేళనం - తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి. చిన్నారులు రంగురంగుల దుస్తులతో వచ్చి ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ఇంచార్జీలు సంగీత, సంధ్య, స్వప్న, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రకంలో చిన్నారులు ఉగాది ప్రాధాన్యతను తెలియజేసే క్రమంలో షడ్రుచులతో కూడిన పచ్చడిని స్వయంగా తయారు చేసి అందరికి ఆ పంచి ఆ పచ్చడి యొక్క గొప్పతనాన్ని వివరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమలో భాగంగా ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ స్నేహ భావానికి ప్రతీకగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు కురాన్ యొక్క ప్రత్యేకతను చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు స్నేహితులకు పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు శ్రీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు,రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉల్లంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



రంజాన్ పండుగను పురస్కరించుకొని మహాత్మనగర్ గ్రామంలో ఉల్లంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఉల్లెంగుల సేవ ట్రస్టు చైర్మన్ ఏకానందం,ఉల్లెంగుల నవీన్,ఆడిశేర్ల సత్యనారాయణ,అక్బర్,సలీమ్,శేరిఫ్,నజీర్,జానీ,ఎడ్ల అంజి రెడ్డి, నేదునూరి గంగరాజం, మశెట్టి శివకృష్ణ,జక్కని రవీందర్,గూడ తిరుపతి, పావురాల సంపత్, కట్ట బ్రహ్మం,బొబ్బిలి అఖిల్, ముస్లిం సోదర సోదరీమణులు,ట్రస్టు సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పి హై స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య, చొప్పదండి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ ఆవరణలో ముందస్తుగా విశ్వావసు సంవత్సర ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఉగాది పండుగ య్నొక్క విశిష్ఠత, ప్రాముఖ్యతలను గూర్చి ఉపాధ్యాయులు విద్యార్ధులకు తెలిపారు. అనంతరం విద్యార్ధులకు ఉగాది పచ్చడి పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి, కిషన్, సిబ్బంది విజయలక్ష్మి, విద్యార్ధులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ప్రకృతి పండుగా.. వెలుగులు నింపే ఉగాది వేడుక

## - నేడు తెలుగు సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ) ఉగాది వేడుకలు

**సూర్య,రాయికల్**

తెలుగు సంవత్సరాది ఉగాది..జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలు..మమతల పరిమళాలు పంచే ఆహ్లాదకరమైన వాతావరణం..కష్టాల వడగాల్పులకు చలించక చైత్రంలో తరవుల్లా స్థిరంగా నిలవడం లక్ష్యంగా సాగే జీవన పయనం.. ఒక్కోసారి ఆశల ఆకులు రాలిన మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా,నవ జీవితానికి అదే నాంది మరెన్నో యుగాలకు ఆరంభ పండగ,అదే నేడు ఉగాది... చైత్రమాసంలో ప్రకృతి సప్తవర్ణ శోభితం అవుతుంది. మోడు వారిన తనువులు చిగురాకుల చీరలు కట్టి, హొయలు పోతాయి..మూగబోయిన కోయిల గొంతు సవరించుకుని కిలకిల రాగాలు పలికిస్తుంది. పల్లెవాలు సోయగాలు పోతే,మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి.ఎటు చూసినా ఆనందాలు, ఆహ్లాదంతో పల్లెలన్నీ పరవశించి పోతాయి నేడు. చైత్రమాసమును మధుమాసం గాను పిలుస్తారు,మధువు అనగా తేనె.జీవితం తేనెలా అమృత తుల్యం కావాలన్నదే ఉగాది ఆంతర్యం.

**- ఉగాది..హిందూ పండుగలా ఆరంభ నాంది**

ఉగాది హిందూ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది మరియు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు గోవాలో జరుపుకుంటారు.యుగాది లేదా ఉగాది అనే పదాలు 'యుగం' (యుగం) మరియు 'ఆది' (ప్రారంభం) అనే సంస్కృత పదాల నుండి ఉద్భవించాయి, ఇది 'నూతన యుగం ప్రారంభం' అని సూచిస్తుంది. సాధారణంగా



గ్రెగోరియన్ క్యాలెండర్‌లో మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వచ్చే ఈ రోజు హిందువులకు చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది.మహారాష్ట్రలో గుడి పద్వ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో ఉగాది, కర్ణాటకలో యుగాది వంటి వివిధ పేర్లతో జరుపుకుంటారు.ఇది అనాదిగా గౌరవించబడిన సంప్రదాయం.ఈ రోజున సంప్రదాయాలలో ముగ్గులు లేదా రంగోలి వంటి రంగురంగుల పుడమి నమూనాలను సృష్టించడం, తోరణం అని పిలువబడే మామిడి ఆకులతో ఇంటి ద్వారాలను అలంకరించడం,బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం,దాతృత్వం అందించడం,నూనె మసాజ్‌లు,ఉత్సవ స్నానాలలో పాల్గొనడం,పచ్చడి అనే ప్రత్యేక వంటకాన్ని తయారు చేయడం, పంచుకోవడం మరియు హిందూ దేవాలయాలను సందర్శించడం వంటివి ప్రజలు చేస్తారు.ఆరు రుచుల మిశ్రమంతో కూడిన పచ్చడి, తెలుగు, కన్నడ హిందూ ఆచారాల ప్రకారం రాబోయే సంవత్సరంలో జీవితంలోని అన్ని అంశాలను స్వీకరించడాన్ని సూచిస్తుంది.

**- ఆరు రుచుల పచ్చడి..ఆరోగ్యానికి ప్రధానం.**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేప పువ్వులు, కారం, చింతపండు, మామిడికాయ, బెల్లం మరియు ఉప్పు కలిపి తయారు చేస్తారు. ఉపయోగించిన అన్ని పదార్థాలు జీవితంలోని వివిధ కోణాలను ప్రతిబింబిస్తాయి.పచ్చడి అనేది చాలా ఇళ్లలో తయారుచేసే ఒక ఆచార వంటకం. పచ్చడి కాకుండా,పచ్చడిలో వాడే ప్రతీ పదార్థం ఆరోగ్యానికి మేలు చేకూర్చే వంటకం. హొళిగే, పులియోగురే వంటి వంటకాలను కూడా తయారు చేస్తారు.పండుగలో మరో ముఖ్యమైన అంశం పంచాంగాన్ని వినడం. పూజారులు,జ్యోతిష్కులు లేదా కుటుంబంలోని పెద్ద సభ్యులు చెప్పే రాబోయే సంవత్సరం గురించి సూచన.పంచాంగ శ్రవణం వల్ల రాబోయే కాలాన్ని అనుసరించి,ఆచరించాల్సిన నియమాలు తెలుసుకోవడం,ఆధ్యాత్మిక పరంగా దైవ చింతన అనే భావనను పంచాంగం కల్గిస్తుంది. ఆనందకరమైన పండుగ అయిన ఉగాదిని ప్రజలు శాంతి, ఆనందం మరియు శ్రేయస్సు యొక్క మార్గదర్శిగా చూస్తారు.



# చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలి

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి. శ్రీధర్ బాబు**

**- ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా**

**- సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీవో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య, మంథని**

చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు ,శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల



కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ వేలాది మంది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళల కు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాలు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేడు మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయా లు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. అనంతరం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ కె.సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు, పంచాయతీరాజ్ ఎస్.ఇ కె.చక్రవర్తి, ఈ ఈ గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంను సరైన పద్ధతిలో అవలంభించాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**- కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కమీషనర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంను సరైన పద్ధతిలో అవలంభించాలని కరీంనగర్ పోలీస్ కమీ షనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అన్నారు. కరీం నగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫెరెన్స్ హాలు నందు రూరల్ సబ్ డివిజన్ నేర సమీక్ష సమావేశం శనివారంనాడు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నిర్వహిం చారు.ఈ సందర్బంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు వారి వారి పరిధిలోని పోలీసు స్టేషన్లను తరుచూ సందర్శిస్తూ వారి పనితీరును పర్యవేక్షించాలన్నారు. డివిజన్‌ల వారీగా ఏసీపీ అధికా రులు డివిజన్ స్థాయిలో ప్రతినెల నేర సమీక్షలు నిర్వహించాలన్నారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆకస్మాత్తుగా తలెత్తే శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించేందుకు సరైన లాఠీ, హెల్మెట్ మొదలగు వాటిని ఎల్లపుడు కలిగి వుండి సంసిద్ధంగా వుండలన్నారు. ఎస్ హెచ్ ఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీసు స్టేషన్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీసుస్టేషన్ మరియు పరిసరాలు కనీస శుభ్రతను పాటించేలా చూడాలన్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరిత గతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పట్టుబడి పోలీసు స్టేషన్లలో వదిలివేయబడిన వాహనాలను వేలం వేయుటకు పై అధికారులకు తెలపాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్ ల ఏర్పాటు, సమన్లు మొదలుగు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాట పై ఉక్కుపాదం మోపాలన్నారు.గంజాయిని నిర్మూలించేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా స్థానిక పాఠశాల, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాల న్నారు. రానున్న రోజుల్లో వచ్చే పండుగలైన రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తుతో పాటు తగిన భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓగా విధులు నిర్వహిస్తున్న వసుంధర ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు ప్రదీప్ (రూరల్), ప్రకాష్ (చొప్పదండి), స్వామి (తిమ్మాపూర్) లక్ష్మీనారాయణ (మానకొండూర్) సంతోష్ కుమార్ (సీసీఆర్బి),డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదమరిస్తే అంతే...!

**- కోతకు గురైన రోడ్డు పట్టింపు లేని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రం నుండి నర్మాల గ్రామానికి వెళ్లే రహదారిపై (గర్లకుంట కట్ట) దగ్గర గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురై భారీ గుంత ఏర్పడింది. అక్కడున్న స్థానికులు రైతులు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. రాత్రి సమయంలో ఏలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన పేటా–టిఎస్ నూతన కార్యవర్గం

## - ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుంది - మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నూతనంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం( పెటా–టిఎస్) అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ లు తెలంగాణ రాష్ట్ర రవాణా. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధ్యక్ష. కార్యదర్శులు మంత్రి గారికి పూల మొక్కను బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా



సంఘ ప్రతినిధులు వ్యాయామ విద్య పటిష్టతకై ప్రతి పాఠశాలలో పిఈటి పోస్ట్ ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇందుకు క్రీడలకు కేటాయించిన బడ్జెట్ ఉదాహరణగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బన్సీలాల్, రామనంద తీర్థ, బాలసాని రాజ్ కుమార్, దొడ్డ వీర్ పాల్ రెడ్డి. బూట్ల రాజ మల్లయ్యలు పాల్గొన్నారు.

# రాబోయే పండుగలు స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలి

## -జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్

**సూర్య, వీణవంక**

భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని, దేశంలోని విభిన్న కులాలు, మతాల వారు రాబోయే పండుగలు అన్ని కుల, మతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ విజ్ఞప్తి చేశారు. వీణవంక పోలీస్ స్టేషన్ లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలు ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పండుగలను కుల,



మతాలకు అతీతంగా జరుపుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో మాదిరిగానే కుల, మతాలతో సంబంధం లేకుండా పండుగలు జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయం లో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుం టామని అన్నారు. పండుగల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు ప్రాంతాలలో పోలీస్ పహారా కూడా ఉంటుందని అన్నారు. ప్రజలకు పోలీస్ సహాయ, సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి మహేష్, గెల్లు శ్రీని వాస్ యాదవ్, లక్ష్మణ్, మధుసూదన్, అఖిల్, హిందూ, ముస్లిం సోదరులు, తదితర అన్ని మండలాల మత పెద్దలు పాల్గొన్నారు.

### ఆపత్కాలంలో రక్తదానం చేసి

## ప్రాణాన్ని నిలబెట్టిన జాతీయ సేవా పథకం వాలంటీర్లు

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్**



జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఏడు రోజుల యూనిట్ ఫోర్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి నగునూరులో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఆరవ రోజున ఉదయం పూట ప్రతిమ హాస్పిటల్ నుండి అత్యవసర పరిస్థితిలో ఫోన్ కాల్ రావడంతో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి ప్రత్యేక శిబిరంలో పాల్గొంటున్న ఇద్దరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను హుటాహుటిన ప్రతిమ హాస్పిటల్ నగునూరులో ఉన్న ప్రతిమ హాస్పిటల్ కి హుటాహుటిన పంపించి రక్తదానం చేయించి ప్రాణాన్ని నిలబెట్టారు. పెసర అజయ్ సీనియర్ వాలంటీర్ డాక్టర్ పడాల తిరుపతి సూచన మేరకు ప్రతిమ హాస్పిటల్ కు ఆకుదారు వరుణ్ మరియు జాడి రాజశేఖర్ అను ఇద్దరు బి జెడ్ సి సెకండ్ ఇయర్ చదువుతున్న వాలంటీర్లను తీసుకొని అశోక్ అనే పేషెంట్ కు ఓపెన్ హార్ట్ సర్జరీ ఉన్నందున అత్యవసర రక్తం అవసరమైన నిమిత్తం ఈ ఇద్దరు వాలంటీర్లు రక్తదానం చేసి తమ యొక్క సేవాభావాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ,మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు షీట్ ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజున 36 మంది వాలంటీర్లు ప్రభుత్వ హాస్పిటల్ కి రక్తదానం చేశారు. అని తెలియజేస్తూ అత్యవసర నిమిత్తం ఆరవ రోజు ప్రత్యేక శిబిరంలో నగునూరు నుంచి ప్రతిమ హాస్పిటల్ కి వెళ్లి రక్త రక్తదానం చేశారని తెలియజేస్తూ వాలంటీర్లను అభినందించారు. వాలంటీర్లతో పాటుగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతిని అభినందించారు.

## తహసీల్దార్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం రూ.50 లక్షల డీ. ఎం. ఎఫ్. టీ నిధులతో నిర్మించనున్న నూతన తహసీల్దార్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.

### పోటాపోటీగా మేకల, గొర్ల వారసంత వేలం

# వేలంపాటలో పాల్గొన్న 34మంది

**-7లక్షలకు వారసంతను కైవసం చేసుకున్న పరకాలకు చెందిన పోరండ్ల రమేష్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గొర్రెల,మేకల వారసంత టెండర్ ను చిగురుమా మిడి తహసిల్దార్, సుందరగిరి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ముద్దసాని రమేష్ సమక్షంలో గ్రామపంచాయతీ ఆవరణంలో శనివారం బహిరంగ వేలంను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో 34మంది ఒక్కొక్కరు 20వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 3లక్షల 33వేల 3వందల నుండి మొదలైన వేలంపాట పోటాపోటీగా ఎవరు ఊహించని విధంగా 7లక్షలకు చేరుకుంది. పరకాలకు చెందిన పొరండ్ల రమేష్ 7లక్షలకు వారసంతను సంవత్సరం పాటు కైవాసం చేసుకున్నారు. ఒక పశువుకు విక్రయిదారుల నుండి వంద రూపాయలు మాత్రమే తీసుకోవాలని అధికారులు సమావేశంలో వెల్లడించారు. వారసంత నిర్వహించే చోట లైట్స్ సౌకర్యం,త్రాగు నీరు సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించాలని, వారసంతకు వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వారసంత వేలంపాటను కైవాసం చేసుకున్న రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్, తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి భూమి విరాళం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం గ్రామ ప్రజలు కోరిక మేరకు లక్ష్మీనరసింహస్వామి గుడికి అనుకోని ఉన్న గాలి సుధాకర్ – చంద్రకళ ఆదర్శ దంపతుల గారి భూమినీ గుడికి కావాలని పెద్దలు జువ్వాడి మన్మోహన్ రావు,కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్ళి అడగగా వారి కోరికను మన్నించి వెంటనే స్పందించి వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడికి ఒక్క గుంట భూమిని దాతగా ఇవ్వడం జరిగింది. వారికి గన్నేరువరం గ్రామ ప్రజలందరి తరుపున శాలువాతో సత్కరించి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్ రావు గారు,బొడ్డు భాస్కర్, బోయిని పోషయ్య,జాలి శ్రీనివాస్ రెడ్డి, బోయినీ మల్లయ్య,దాసరి అంజయ్య, తాటికొండ కనకయ్య,బోయిని లచ్చయ్య,ముక్కెర భూమయ్య,రాపోలు విరమల్లు,బోయిని రాములు, గాలి తిరుపతి గార్లు పాల్గొన్నారు,

## 31వ డివిజన్లో ఇంటింటికి కాషాయ ధ్వజం పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతిసత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్,శంకర్, రామారావు,పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్,ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులుపాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

## ఈ ఉగాదికి ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**సూర్య కొత్తపల్లి.**



ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలతో ఈ ఉగాది స్వాగతం పలకాలని , అందరికీ మంచి జరగాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తెలుగు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా అష్ట ,ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పరమల్యాల

## ప్రీమియరు లీగ్ సీజన్-8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య,గంగాధర**

గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో ఉప్పరమల్యాల ప్రీమియరు లీగ్ సీజన్–8 క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్కు ఉప్పరమల్యాల దొంతుల శ్రీనివాస్ Prize money sponsor చేయడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్కు ముక్య అతిధిగా గంగాధర మండల మాజీ MPP కర్ర బాపురెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్లో మొదటి మ్యాచ్ దోమకొండ శ్రీకాంత్ 11 VS దోమకొండ మారుతీ జట్ల మధ్య జరుగగా, అందులో విజేతగా దోమకొండ శ్రీకాంత్ జట్టు నిలిచారు. విజేతగా నిలిచిన జట్టుకు క్రీడాకారులు, నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## నరేంద్రలో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం ,లక్ష్మి దేవిపల్లి గ్రామంలో నరేంద్ర విద్యాలయంలో ముందస్తు ఉగాది సంబరాలు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు సంవత్సరాది పండుగ గా అందరు జరుపుకుంటారని అన్నారు. ఉగాది పచ్చడి విశేషాలు వివరించారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు మంచి ఆయురారోగ్యాలతో ఉండి ఉన్నత చదువులు చదువాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కస్పాండెంట్ గుజ్జుల గోపాల్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ ప్రారంభం

**- సంవిధానం రక్షణకు కార్యకర్తలతో ప్రతిజ్ఞ 312 మందికి రూ.3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ**

**- ఏఐసీసీ, టీ పీ సీ సీ ప్రతినిధులు హాజరు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ జగిత్యాల జిల్లా స్థాయి సన్నాహక సమావేశంను శనివారం నిర్వహించారు.భారత రాజ్యంగాన్నీ రక్షించాలని, అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలని జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టింది. జిల్లా పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీ పీసీసీ ప్రతినిధి అవేజ్, రుద్ర సంతోష్ హాజరయ్యారు. సంవిధాన రక్షణ కోసం,హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ



చేయించారు.కార్యక్రమ నిర్వహణను వివరించారు.జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్ళాలని సూచించారు. భారత సంవిధాన రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా నిలిచానని, పార్టీ నీ బలోపేతం చేయడంలో కృషి చేశానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత సంవిధాన రక్షణ అందరి బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కత్తి వెంకట స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సేవలు రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ కి అవసరమని, అధిష్ఠానం దృష్టికి సైతం తీసుకెల్లామని అన్నారు.అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 312 మందికి రూ. 3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత,ఆత్మీయత కనిపిస్తోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మున్ను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని అన్నారు.మతసామరస్యానికి ప్రతీకగా రంజన్ మాసమని అందరూ సుఖశాంతులతో,సహెూదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.సుమారు 600మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మున్ను, జంగిలి కిషోర్ లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, మైనార్టీ నాయకులు షాకీర్,మసూద్,మోభిన్, బాబా,ఖలీల్,శంశీర్,నబి సాబ్, ముజాఫర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,నరేష్, నాగరాజు,రాకేష్ నాయక్,రాజేష్,గుమ్మడి సంతోష్, మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజేన్స్ ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఉగాది పచ్చడి,బూరెలు పంపిణీ చేశారు .సీనియర్ సిటీజెన్లకు విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లాలోని 22 మంది వివిధ మండలాల సీని యర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులకు ఉగాది పురస్కారాలు రిటైర్డ్ జాయిం ట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శు లు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి, ధర్మపురి నియో జకవర్గ అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.దేవరెడ్డి, గొల్ల పల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగ రావు, నాయకులు దేవేందర్ రావు,నారాయణ,సింగం గంగాధర్, రాధ, జలజ, విజయలక్ష్మి,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్వహక్కులు పౌర హక్కులతోనే

**- హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**సూర్య, ఎండపలి**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కు లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అవగాహన కల్పించాలని ప్రతినెల నిర్వహిం చారు. పౌరోహక్కుల దినోత్సవం,నిర్వహించారు, ఎండపల్లి మండలాలోని మారేడుపల్లి గ్రామంలో గిర్దావర్ అన్వేష్, పంచాయతీ కార్యదర్శి హఫీజ్‌ల ఆధ్వర్యంలో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో గిర్ధవర్ అన్వేష్, మాట్లాడుతూ పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుత వాతా వరణంలో బ్రతకడానికి సర్వ పౌర హక్కులు ఉంటాయని హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులకు రాజ్యాంగం ద్వారా రక్షణ ఉంటుందని తెలుపుతూ పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని అన్నారు.వారిపై వివక్ష చూపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని, పౌరులు హక్కులతో పాటు విధులను పట్ల కూడా అవగాహన కలిగి ఉన్నట్లయితే పౌర సమాజం ప్రగతి పథంలో నడుస్తుం దని అధికారులు తెలియజేశారు.కార్యక్రమంలో వెటర్నరీ అధికారి మనోజ్, ఏ.ఎస్.ఐ మునీర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ అష్ఫల్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీ నారాయణ, ఏఎన్ఎం సరిత,ఆశ వర్కర్ హరిత, సి.ఏ లక్ష్మి,వి.ఓ.ఏ రజిత, కారోబర్ గర్వందుల లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి లో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు ఉగాది పట్టణం లోని స్థానిక విశ్వశాంతి పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు .పాఠశాల యాజమాన్యం ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థినీ విద్యార్థులందరికీ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ పచ్చడిలో ఉన్న ఆరు రుచులు మనిషిలోని ఆరు అనుభూతులను తెలియజేస్తుందని,ఉగాదిలో 'ఉగ' అంటే నక్షత్ర గమనం అని,నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది అన్నారు.యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగా దిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందిం దని,చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణ ప్రతీతి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, షారు,రజిత, సంజన, ఇందూజ,శృతి,శ్రీజ, మనీషా,మమత, అపర్ణ,స్రవంతి,ప్రత్యూష,రాజ్యలక్ష్మి, మమత,సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఉగాది ముందస్తుగా సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.తరగతి గదులన్ని నిత్య నూతనాలతో మామిడాకులతో అలంకరించుకుని వివిధ రకాల పుష్పాలతో పాఠశాల ముందు ముగ్గులు వేసుకున్నారు.ఉగాది పచ్చడి చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి ఉగాది ప్రాముఖ్యతను గురించి పిల్లలకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం - జన్మ - ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయనదే సంవత్సరాది. ఉగాది - వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. ఆరు రుచులతో కలయికతో ఏర్పడిన పచ్చడి ప్రాముఖ్యతను కూడా వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి మరియు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకరా శ్రీనివాసరెడ్డి,యజ్ఞశ్రీ,అనిత హెడ్మాస్టర్ రాజేష్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పిల్లలు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా ములాసపురాజన్న తొమ్మిదో సారి ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి 05**

తొమ్మిదోసారి సుతారి గుత్తేదారు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా ములాసపు రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో లీగల్ అడ్వైజర్ రాచకొండ రామన్న, గౌరవ సలహాదారులు తూ%శీ% భీమయ్య, బొక్కల నర్సయ్య, జిల్లాల పెద్దన్న, చిట్ల శ్రీనివాస్, జిల్లాల ప్రభాకర్ఉపాధ్యక్షులు భారతపు శ్రీనివాస్, దన్నపునేని చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గోలి గంగారాం, సంయుక్త కార్యదర్శి భారతపు రమేష్, ప్రచార కార్యదర్శి గోలి రవి, కోశాధికారి దయ్యాల రాజేశం, ఉపకోశాధికారి గంగం లచ్చం డైరెక్టర్లు బక్కశెట్టి రాజరెడ్డి, జిల్లాల రవి, ఓడ్నాల రాజన్న, కూసరి రాజన్న, గోనె లక్ష్మణ్, వేల్పుల దుర్గయ్య, బేతి రాజన్న, బూసి రాకేష్, భారతపు రాజన్న, దయ్యాల రాజం లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ1988వ సంవత్సరం నుండి 37 సంవత్సరాలుగా నాలుగు పర్యాయాలు గౌరవాధ్యక్షునిగా, తొమ్మిది సార్లు అధ్యక్షునిగా సంఘానికి సేవలందిస్తున్నారు. సభ్యుల మద్దతుతో, సలహాలతో, సూచనలతో ముందుకు వెళ్తూ సంఘ భవన నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ వేసుకోవడం జరిగింది.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో గోడల పని జరుగుచున్నది అన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన చింతకుంట్ల రాజనర్సయ్య (58) అనే వ్యక్తి శనివారం జగిత్యాల రూరల్ మండలం పొలాస శివారులోని వాగులో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. తిప్పన పేట శివాలయం పులి వోర్రెలో కరెంట్ షాక్ పెట్టి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పెరిగిన ఉపాధి హామీ కూలీల వేతనాలు

**సూర్య పాలకుర్తి**

దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకింద కూలీలకు వెతనం పెంచుతూ.నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్స రానికి గాను కనీస వేతనం రూ.300 నుంచి రూ.307లకు పెంచారు. అయితే పెంచిన వేతన 2024-25 కంటే రూ.7 అదనం. అయితే, పెరిగిన వేతనం ఏప్రిల్ 1 నుంచి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా అమల్లోకి రానున్నట్లుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.కాగా, ఉపాధి హామీ పథకం



2005లో ప్రారంభం అయినప్పటికీ.. అధికా రంగా 2006లో అధికారికంగా ఆయా రాష్ట్రాల్లో అమలు చేశారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు కనీసం 100 రోజులు పని కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భద్రత, ఉపాధి దొరుకుంతుండటంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఈ పెంపుదల ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. అత్యధికంగా హర్యానా రాష్ట్రంలో 400కు పెరిగింది. గతంలో 374 ఉండగా ఇప్పుడు 400 కు పెంచడం జరిగింది. దాని తర్వాత స్థానంలో 319 రూపా యలతో తమిళనాడు ఉంది. అతి తక్కువ వేత నం 237 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతు ంది. పెంచిన వేతనాలు ఏప్రిల్ ఫస్ట్ నుండి అమల్లోకి రానున్నాయని కేంద్రం తన ప్రకటనలో వివరించింది.

## యూనివర్సల్ పాఠశాలలో ఉగాది వేడుకలు

**సూర్య పాలకుర్తి**



మండలంలోని జీడి నగర్ యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం అఫ్జల్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాలను అందంగా అలంకరించడంతోపాటు పండుగ వాతావరణంలో వేడుకలను నిర్వహించారు. విద్యార్థినిలు సాంప్రదాయ రీతిలో బోనాలు ఉగాది పచ్చడి చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇస్మాయిల్ మాట్లాడుతూ పండుగలు మన జీవితాలలో సుఖాన్ని విజయాలను తీసుకొస్తాయని అందరూ సంతోషంతో పండుగ నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పండుగకు ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని ఆయన పిల్లలకు సూచించారు. ఐక్యత అభిమానం పండగల నేపథ్యాన్ని గుర్తు చేసేందుకే తాము అన్ని పండుగలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఇస్మాయిల్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరయ్యారు.

## సరస్వతి స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడకలు

**సూర్య కోరుట్ల టౌన్**

పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది పండుగ,ఆర్ఎస్ఎస్ వ్యవస్థా పకులు డాక్టర్ కేశవరావు




బలిరాం పంత్ హెడ్గేవర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, గీతా సత్సంగ్ వ్యవస్థపాక అధ్యక్షులు చిలమంతుల ఛత్రపతి హాజరై ఉగాది ప్రశస్త్యాన్ని పిల్లలకు సవివరంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం గావించి, ఉగాది పచ్చడి పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్,కోశాధికారి మరియు కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్,సమితి కార్యదర్శి చెట్ పల్లి శంకర్, సహ కార్యదర్శి మంచాల జగన్, RSS జిల్లా సహ వ్యవస్త ప్రముఖ్ గట్ల శివ కుమార్, RSS నగర వ్యవస్త ప్రముఖ్ గంగుల రాజ్ కుమార్ మరియు రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ధోనే రాజేశ్వర్,పాఠశాల ప్రధానచారి గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చందుర్తి లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో శనివారం రోజున మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో తెలుగుదేశం



83వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆనాటి నుండి నేటి వరకు ఆ ఒక్కడే అతడే లింగంపల్లి నంబర్ వెంకటి టిడిపి జెండాలు మోస్తూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికిని కోల్పోయినప్పటికీ అందులోనే ఉంటూ మండల వ్యాప్తంగా తెలుగు దేశంను ఉనికిని కాపాడుతున్న లింగంపల్లి వెంకట్ ని పలువురు గ్రామానికి చెందిన వ్యక్తులు అభినందిస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని మజీద్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరు పతి రెడ్డి అద్వర్యంలో



మండలం లోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ధర్మపురి శాసన సభ్యులు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. మొదట ముస్లిం సోదరులు చేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రూపులనాయక్, వైస్ ఛైర్మెన్ అరిగే లింగయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సొగల తిరుపతి, బ్లాక్ టు అధ్యక్షులు కోమటి రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొత్త నర్సిహులు, మాజీ వైస్ ఛైర్మెన్ కాదే సూర్య నారాయణ, మాజీ వీ ఎస్ ఎస్ ఛైర్మెన్ దేవి జనార్దన్, మాజీ ఉపసర్పంచ్ ఒడనాలా శంకరయ్య, నాయకులు ఒరేం చిరంజీవి, మైనార్టీ సంఘం నాయకులు ఎం డి హుస్సేన్, ఎం డి హాఫిజ్ జాహర్, బాబా ముజేహిద్ గౌస్ బాబా తది తరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**

చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించ గా శనివారం దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యులు కలిసి జమ చేసిన



రూ.10,500లను రాయికల్ మండలంలోని భూపతి పూర్ గ్రామానికి చెందిన తోకల రవీంద ర్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహా యం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయిలో మహేం దర్ మేము ఒకే కంపెనీలో పనిచేసే వారమని,దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టాల్లో ఉన్న దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.

## ఆలయానికి శుద్ధ జల యంత్రం అందజేత

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని నాగారం శ్రీ ఆంజనేయ స్వామిగుడికి శుద్ధ జల యంత్రం (వాటర్ ప్యూరిఫైడ్)ను పట్టణానికి చెందిన మాచర్ల హరిదాస్ అంద జేశారు.ఈ సందర్భంగా దాత కుమారుడు రాజశేఖర్ ను



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ విక్రమ్ కుమార్ గౌడ్,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు రాయిల్ల ప్రభాకర్, సందెల గణేష్,ఓజ్జెల రాజరెడ్డి,కల్లెడ రాజు, సిర్పా మణిదీప్,నోముల జ్యోతి, రాజేందర్,ఆలయ అర్చకులు భరత్ శర్మ ఆలయ సిబ్బంది హేమాద్రి, భక్తులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 పరిధిలోని జిడికె -1 సి.ఎస్.పి శుక్రవారం 6 రేకులు (సుమారు 24,068 టన్నుల) బొగ్గు రవాణా చేసి రికార్డు సృష్టించింది. ఈ మేరకు శనివారం



రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా కు సహకరించిన ఉద్యోగులను డి.లలిత్ కుమార్ అభినందించారు. అదేవిధంగా మార్చి నెల బొగ్గు రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను శుక్రవారం నాటికి 4,81,850 టన్నుల రవాణా చేసినందుకు గాను జిఎం అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ఇతర కార్మికులకు అభినందనలు తెలియజేసి ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. భవిష్యత్తులో అందరూ కలిసి కట్టుగా పని చేసి జిడికె-1 సి.ఏస్.పి కి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యా లను సాధించే విధంగా కృషి చేయాలని జిఎం కోరారు.

## దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

**సూర్య ధర్మారం**

ధర్మారంలోని మండల విద్యావ నరుల కేంద్రంలో అలీంకో, సమగ్ర శిక్షా వారి సహకా రంతో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశా



లలో చదువుతున్న వివిధ రకాల వైకల్యం కలిగిన దివ్యాంగ పిల్లలకు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ చేతులమీదుగా ఉపకరణములు పంపిణీ చేశారు. ఇందులో నాయకం పల్లికి చెందిన ఎర్ర కృషగ్నకు హియరింగ్ ఎయిడ్, పెర్కపల్లికి చెందిన పిట్టల కీర్తన. నాయకంపల్లికి చెందిన మైనేని స్వాతికి క్యాలిపర్స్, రామాయపల్లికి చెందిన మార్క రక్షితకు బ్రెయిలీ కిట్‌లు అందించడం జరింగిందని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు.ఈకార్యక్రమములో మండల విలీన విద్యా ఉపాధ్యా యులు బి.దుర్గ, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

**-డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. శనివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల




ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి బోల్టర్ మైనింగ్, లాంగ్ వాల్ పనులపై చర్చించారు. వారు మాట్లాడుతూ లాంగ్ వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ,ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం,డిజిఎం కె.జనార్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తెగిపడి గొర్రెల మృతి

**సూర్య పాలకుర్తి**

మండలంలోని జీడినగర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మూడు గొర్రెలు మృతి చెందా యి. ఈ సంఘటనలో ఇద్దరు



పశువుల కాపరులు ప్రమాదం నుండి బయటపడటంతో వారి కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. అక్కడున్న ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ధర్మా రం మండలంకు చెందిన కొమ్ము రాజయ్య, పుట్ట హనుమంతు గత మూడు నెలల నుండి తమ గొర్రెలను మేత కోసం ఈ ప్రాంతానికి తీసుకువచ్చారు. దినమం తా గొర్రెలను మేపుతూ రాత్రిళ్ళు ఎక్కడో చోట తలదాచుకుంటు న్నారు. తమ దినచర్యలో భాగంగా శనివారం జీడి నగర్, కన్నాల రహదా రిలో ఉన్న పొలాల వద్ద గొర్రెలను మేపుతున్నారు. ఉన్నఫలంగా రైతుల పొలాలకు విద్యుత్ సరఫరా చేసే తీగలు తెగి నీరు ప్రవహిస్తున్న కాలువలో పడటం జరిగింది. అటుగా వెళ్లిన గొర్రెలు విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందాయి. వాటి వెనకాలనే ఉన్న ఇద్దరు పశువుల కాపరులు మీ ప్రమాదం నుండి బయటపడ్డారు అలాగే కులా ల్లో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు కూడా ఆ సమయంలో లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని రైతులు పేర్కొంటున్నారు. కాగా అప్పుడే అటు గా వచ్చిన కన్నాల గ్రామానికి చెందిన భూతగడ్డల రమేష్ పరిస్థితిని గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేశారు అంతేకాకుండా అటుగా వెళ్లే వారందరినీ కూడా అప్రమత్తం చేయడం జరిగింది.

# సృష్టి ఆరంభానికి నాంది ఉగాది

## - వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చైత్ర శుద్ధ పాడ్యమిని బ్రహ్మ సృష్టి ఆరంభానికి శుభ ముహూర్తంగా ఎంచుకున్న రోజు అని ఈ రోజు సృష్టిలో కొత్త యుగానికి నాంది పలకడం తో ఈ రోజును ఉగాధిగా జరుపుకోవడం ఆనవాయితీ అయిందని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో శనివారం చైత్ర మాస వసంతోత్సవాలలో సోమవతి అమావాస్యను పురస్కరించుకుని శ్రీ దుర్గా భవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం, మహాహారతి, ధ్వజా రోహణ కార్యక్రమాలను ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం



చేస్తు శరీరానికి గుణాలకు ఎంతో అంతరం ఉందని, శరీరం క్షణ భంగురం, గుణాలు అకల్పాంతం నిలిచే ఉంటాయన్నారు. సద్గుణ సంపత్తి గలవారి జీవితాలు ఎల్లప్పుడూ సమాజా నికి అనుసరణీయమేన్నారు. ఆదివారం ఉగాది నుండి ఆలయంలో ప్రారంభమయ్యే చైత్ర మాస వసంతోత్సవాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ పూజ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, భక్తులు పాల్గోన్నారు.

### నేడు ఉగాధి వేడుకలు

శ్రీదుర్గాభవానీ ఆలయంలో నిర్వహిస్తున్న వసంతోత్సవాలో భాగంగా ఆదివారం ఉదయం పుణ్యావాహచనం, కలశ స్థాపన, అమ్మవారికి విశేష అలంకరణ, విశేష హారతులు, ప్రత్యేక పూజలు,ఉగాధి పండుగా సందర్భంగా సాయంత్రం 4గంటలకు పంచాంగ శ్రవణం జరుగుతుందని ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్ తెలిపారు.

# మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభినందన

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ మున్సిపాలిటీ ఆస్తి పన్నుల వసుళ్లలో టాప్ గా నిలిచి, 15వ ఆర్థిక సంఘం నిధులకు కూడా అర్హత సాధించినందుకు శనివా రం హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు మిగతా సిబ్బందిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం సుమారు 30 లక్షల రూపాయలు ఎక్కువగా వసూలు జరిగాయని, ఇందు కోసం



కృషి చేసిన అధికారుల కృషి బేష్ అని అన్నారు. ఆస్తి పన్నుల వసూలులో గత సంవత్సరం కంటే 12.09 శాతం ఎక్కువగా 100 శాతం పన్నులు వసూలు చేసి, రాష్ట్రంలోనే ఆస్తి పన్నుల వసూలులో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం నిలిచిందని అన్నారు. తద్వారా 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు పూర్తి స్థాయి అర్హతలు సాధించడం జరిగిందని అన్నారు. గతంలో 2 కోట్ల 64 లక్షలు వసూలు చేయగా, ఆర్థిక సంవత్సరం వారం రోజుల ముందుగానే 100 శాతం సాధించి 2 కోట్ల 91లక్షలు వసూలు చేసినందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, కిషన్ రావు, జవాన్లు సుధీర్, రాజు, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12న వీర హనుమాన్ విజయ యాత్ర

**- కరపత్రాలు ఆవిష్కరించిన విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నేతలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఏప్రిల్ 12వ తేదీన నగరంలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ , భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ కన్నం శంకర్ తెలిపారు.ఈ యాత్రకు సంబంధించిన కరపత్రాలు,వాల్ పోస్టర్లను శనివారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఆవిష్కరిం చారు.ఈ యాత్ర గాంధీ రోడ్డులోని రామాలయం వద్ద ప్రారంభమై టవర్ సర్కిల్, ప్రకాశం గంజ్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టా ండ్, గీత భవన్, కోర్టు రోడ్డు, మంచిర్యాల చౌరస్తా మీదుగా కొనసా గుతుందని తెలిపారు.ఈ యాత్ర ద్వారా హిందూ సమాజాన్ని జాగృతం చేయడానికి విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ హాజరవుతారని చెప్పారు. ధైర్యం, శక్తి సామర్థ్యాలకు ప్రతీక అయిన టువంటి హనుమంతున్ని ఆదర్శంగా తీసుకొని హిందూ యువత దేశ, ధర్మ రక్షణ కోసం పాటుపడాలని,లవ్ జీహాదీల నుండి మాతృ మూర్తుల రక్షణ, మత మార్పిడుల నిరోధం కోసం ఈ ర్యాలీలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంత గోరక్ష కమిటీ సభ్యుడు ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా సహ కార్యదర్శి తోట రాజేందర్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గుజ్జేటి రాజేందర్, నగర కన్వీనర్ ఎల్లబోయిన మహేష్, నగర గోరక్ష ప్రముఖ్ వంశీ, నగర విద్యార్థి ప్రముఖ్ సంతోష్, నగర సహ సంయోజక్ రంజిత్, అలిమిల్ల సతీష్, నగర సత్సంగ్ ప్రముఖ్ వంగర ఆంజనేయులు,భజరంగ్ దళ్ నగర కన్వీనర్ మహేష్ యాదవ్,అఖిల్,అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హుజూరాబాద్ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు ఉగాది వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలలకు హాజరయ్యారు. పాఠశాలలో ముగ్గులు వేసి అందంగా తయారు చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించే పలు నాటకాలను ప్రదర్శించారు. ఉగాది పండుగ ఎలా జరుపుకుంటారో తెలియజేసే నాటకము వేసి పిల్లలందరికి ఉగాది పచ్చడిని పంచి పెట్టారు. పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగ నుండే సంవత్సరం ప్రారంభమవుతుందని, తెలుగులో చైత్రమాసం మొదటి నెలగా పిల్లలకు వివరించారు. జనవరి 1న జరుపుకునే నూతన సంవత్సరం ఇంగ్లీష్ వారిదని, మన సాంప్రదాయం ప్రకారం ఉగాది నుండి నూతన సంవత్సరంగా జరుపుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఐఐటీ నీట్ లో టాపర్ విద్యార్థులకు సత్కారం

**సూర్య గంగాధర**




గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా లోని సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ఏకలవ్య ఐఐటీ, నీట్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించిన విద్యార్థులను సత్కరించినట్లు పాఠశాల డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య తెలిపారు. ఈసందర్భంగా నిహాల్ మొదటి స్థానంలోనూ, సిహెచ్. హర్షిని, కె. కృష్ణప్రియ, ఎం స్నేహ స్కూల్ టాపర్స్ గా నిలిచినట్లు తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ కాంట్రాక్ట్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణ మఠం అధ్యక్ష మహారాజ్ స్వామి బోధ మాయానంద స్వామి, ఫార్మర్ సీఈవో, టెక్ మహీంద్రా బిపిఓ విజయ్ రంగినేని, టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను మెమోటో, మెడల్స్ తో సత్కరించారు. రాష్ట్రస్థాయి, స్కూల్ స్థాయి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను పాఠశాల మేనేజ్మెంట్ చిప్ప వీరేశం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పోచమ్మ గుడి దగ్గర నీటి వసతిని కల్పించిన కాంగ్రెస్ నాయకుడు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్**



తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద దాదాపు 8 సంవత్సరాల క్రితం నిర్మించిన అటువంటి వాటర్ ట్యాంక్ అసంపూర్తిగా పనులు చేసి నిలిపివేయగా గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు రాగుల పర్శరాములు గౌడ్ తన సొంత డబ్బుతో దాదాపు 15 వేల తో పోచమ్మ గుడి వద్ద నిరంతరం వాటర్ ఉండేలా మామిడి రాజయ్య వ్యవసాయ బావి నుండి వాటర్ లైన్ వేసి అసంపూర్తిగా నిర్మించినటువంటి వాటర్ ట్యాంక్ కి మరమ్మత్తుల చేపట్టి ప్రజలకు,భక్తులకు పోచమ్మ గుడి వద్ద నిరంతరం నీటి సౌకర్యం ఉండే విధంగా చేయడం జరిగింది.గ్రామ ప్రజలు,భక్తులు పర్శరాములు గౌడ్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఘనంగా ఐ.వి.వై పీయస్ల వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



సీతారాంపూర్ లో గల ఐ.వి.వై విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా అనేక కార్యక్ర మాలు నిర్వహించినప్పుడే విద్యార్థులు మరింత ముందుకు వెళ్తారని తెలిపారు. చక్కటి క్రమశిక్షణతో ఐవివై విద్యాసంస్థలు విద్యను అందిస్తున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ పాల్ రెడ్డి, ఐ .వి. వై విద్యాసంస్థల చైర్మన్ మహేష్ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చెక్కు అందజేత

**సూర్య, హుజూరాబాద్**



ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కింద నాలుగు లక్షల రూపాయల చెక్కులను శనివారం హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంకర్ల మల మూత్రం రోడ్డుపై పారాబోత

## - సెప్టిక్ ట్యాంకర్ నిర్వాహకుల నిర్వాకం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తాండ జిల్లెల్ల పల్లె గ్రామల సమీపంలో AP12U9720 గల వాహనం సెప్టిక్ ట్యాంక్ నుంచి మలమూత్రాన్ని రోడ్డుపై డంపింగ్ చేస్తున్న ఘటన స్థానిక ప్రజల్లో ఆగ్రహాన్ని రేపింది. గ్రామానికి కేవలం కొన్ని మీటర్ల దూరంలో ట్యాంకర్ల ద్వారా మలమూత్రాన్ని పారబోస్తుండటం ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ డంపింగ్ వల్ల ప్రదేశం చుట్టూ దుర్వాసన వ్యాపిస్తోంది. పైగా, పొలాలకు సమీపంలోనే ఇదంతా జరుగుతుండటంతో సాగు నీరు కలుషితం కావడం, పంటలపై ప్రభావం పడే అవకాశం ఉంది. కొన్ని కాలువలు, చెరువుల వద్ద కూడా మలమూత్రాన్ని వేస్తుండటాన్ని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చాలా రోజులుగా ఇలానే జరుగుతుండడంతో గాలి పీలవడానికే ఇబ్బందిపడుతున్నామని జ్వరాలు, విరేచనాల వంటి సమస్యలు వస్తున్నా యని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఏం జరుగుతుందో అని కన్నెత్తి చూడని అధికారుల నిర్లక్ష్యం అంటూ డంపింగ్ చేస్తున్న వారికి ఎటువంటి చర్యలు లేవా అని గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డుపై మలమూత్రాల డంపింగ్‌ను



నిలువరించాలని, బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com



# ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా

**- సింగరేణి చరిత్రలో శుక్రవారం ఆల్ టైం రికార్డ్**

**- ఉద్యోగులకు అభినందనలు తెలిపిన సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి చరిత్ర లో శుక్రవారం బొగ్గు రవాణా లో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయడం కూడా మరో ఆల్ టైం రికార్డే. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ నేనావత్ బలరాం నాయక్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి తన అభినందనలు తెలియజేశారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందని, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతోపాటు మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా



బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తు చేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అన్ని గనులు, సి.హెచ్.పి.ల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడంపై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**- కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్‌కు పర్యావరణ అనుమతులు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని(వీకే) ఓపెన్ కాస్ట్‌కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్ట్ (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్డిఎం. సుభాని, జీఎం(సీపీపీ) ఐత మనోహర్, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# సింగరేణి పాలిటెక్నిక్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కి చెందిన కళాశాలలోని పాలిటెక్నిక్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా కళాశాలలో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్ లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ లలో ప్రవేశాల కొరకు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యంలో 10వ తరగతి విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ పాలిటెక్నిక్ నోటిఫికేషన్-2025 జారీ చేయడం జరిగింది. ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాల్లో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో విద్యనభ్యసించాలంటే 10వ తరగతి తర్వాత విద్యార్థులు పాలిసెట్ రాయవలసి ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం పాలిసెట్ దరఖాస్తు 19 మార్చి 2025 నుంచి 19 ఏప్రిల్ 2025 వరకు చేసుకోవచ్చును. ఈ యొక్క పాలిసెట్ పరీక్ష 13-5-2025 న నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష ఫలితాలు జూన్ లో ప్రకటిస్తారని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలలో డిప్లొమా కోర్సుల్లో విద్యనభ్యసించుటకు ఈ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. పాలిటెక్నిక్ డిప్లమా ద్వారా మంచి నైపుణ్యత సాధించవచ్చు. మూడు సంవత్సరాల డిప్లొమా పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకా శాలు ఉంటాయి, సొంతంగా ఏదైనా పరిశ్రమ పెట్టుకోవచ్చు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ (బి-టెక్) లేటరల్ ఎంట్రీ ద్వారా ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసి నేరుగా బీటెక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు. ఇంటర్మీడియట్ ద్వారా ఎంసెట్ పరీక్ష రాసి యూనివర్సిటీ కాలేజీలలో మరియు మంచి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించడం ఉన్న పోటీ కన్నా పాలిటెక్నిక్ పూర్తి చేసి ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా మంచి కాలేజీలలో బి-టెక్ లో సీటు సాధించడం సులభం. ఈ యొక్క ప్రయోజనాలన్నీ దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలలో



ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు ఇతర పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు ఈ పాలీసెట్-2025 ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకొని పరీక్ష కోసం సన్నద్ధమై మంచి ర్యాంకు లేదా ఉత్తీర్ణత సాధించి డిప్లొమా కోర్సులు చేయాలి. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్ లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ లలో కోర్సులు నిర్వహించబడుతున్నాయి. పాలిసెట్ ల ద్వారా ప్రవేశం లభిస్తుంది. 50 శాతం సీట్లు ఓపెన్ గా ఎవరైనా ప్రవేశం పొందవచ్చు, 50% సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం కేటాయించబడతాయి. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎడ్యుకేషనల్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి మరియు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోయిన సెల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన లేక్ పోలీస్ కానిస్టేబుల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ డామ్ కట్టపైకి కాలక్షేపానికి వచ్చిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కి చెందిన మహమ్మద్ సల్మాన్ తన మొబైల్ ఫోన్‌ను అక్కడే పెట్టి మర్చిపోయాడు. అటుగా వెళ్తున్న లేక్ పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది మొహమ్మద్ గౌస్ ఆ మొబైల్ ఫోన్‌ని గమనించి బాధితుడికి తిరిగి అందజేశారు. బాధితుడికి మొబైల్ ఫోన్‌ను అందించినందుకు గౌస్ కానిస్టేబుల్ ను ఉన్నతాధికారులు అభినందించారు.




## మూఢత్వంతో పరువు హత్య

**- సి పి ఎం నాయకులు**

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో జరిగిన హత్య ఘటన నేపథ్యంలో శనివారం రోజున సి పి ఎం నాయకులు మృతుని ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం సి పి ఎం నాయకులు మాట్లాడుతూ సాయికుమార్ ను హత్య చేసిన మూర్తులను కఠినంగా శిక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం కార్యదర్శి వర్గ సభ్యులు ముత్యం రావు, జిల్లా నాయకులు అశోక్ శ్రావణ్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## అభిమాని అంతిమయాత్రలో మధన్న...

**- తుదిశ్వాస వరకు మధన్న పేరే కలవరింపు**

**- కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓ వృద్ధురాలు తన అభిమానాన్ని చాటుకుంది. తుది శ్వాస విడిచే సమయంలోనూ తన అభిమాన నాయకుని గురించే మాట్లాడుతూ కన్నుమూసిన సంఘటన కమాన్‌పూర్ మండలంలో చోటు చేసుకుంది. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభిమాని పెద్దవ్వ కుంభం లచ్చమ్మ అనే వృద్ధురాలు మృతి చెందగా ఆమె అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. లచ్చమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధూకర్ ఆమె అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. అయితే లచ్చమ్మ పుట్ట మధూకర్‌కు పెద్ద అభిమాని కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు ఎప్పుడు వెళ్లిన లచ్చమ్మను కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకునే వారు. అయితే అనారోగ్యంతో మంచం పట్టిన లచ్చమ్మ తుదిశ్వాస విడిచే సమయంలోనే మదన్న బిడ్డ అంటూ కలవరిస్తూ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంత పెద్ద అభిమాని మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భావోద్వానికి గురయ్యారు.

## ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయం నందు ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ముందస్తుగా ఆర్జీ-2 జిఎం కార్యాల యం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉగాది పచ్చడి, బక్షాలను అందచేసి ఉద్యోగులందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రేద్రుషుల సంఘమమైన తెలుగు వారి మొదటి పండుగ, ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదా సంతోషాన్ని, అభివృద్ధినీ ప్రసాదించాలని, ఈ సంవత్సరంలో ఆర్జీ-2 ఏరియా ఇప్పటివరకు 98 శాతంతో ఉత్పత్తి సాధించిందని, రాబోయే రోజుల్లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య కోరుకున్నారు. అలాగే మరొక సారి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు, యూనియన్ ప్రతినిధులకు అధికారులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ పంపించిన ఉగాది మరియు రంజాన్ పండుగల సందేశాన్ని ఉద్యోగులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్టు అధికారి వకీల్ పల్లి గని ఏ.నెహ్రూ, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, పర్సనల్ డిజిఎం & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ అధికారి పండరీ నాథ్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, నాయకులు అన్నారావు, ఆఫీస్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం కొరకు దరఖాస్తు అందజేయడానికి గడువు తేదీ ఏప్రిల్ 15 వరకు పొడగించినట్లు రామగుండం-3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలిపారు. దీనికోసం సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా కోరారు. ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు రూ.60,000/-చెల్లించవలెనని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.